# మరుగేలరా ఓ రాఘవా.....

వై. రాంబాబు & శౌరి



పారిజాతం పదిరోజుల నుంచి పరీక్షగా చూస్తుంది.

అతను ఆలశ్యంగా వస్తున్నాడు.

ఎప్పుడూ ఆఫీసుటైమ్ కాగానే ఓ అర గంట అటూఇటుగా ఇంటికి చేరుకునే మనిషి రాత్రి బాగా పొద్దుపోయి వస్తున్నాడు.

ఒకరోజు చూసింది.

రెండురోజులు చూసింది.

పది రోజులుగా ఇదేతంతు.

పైపెచ్చు, అతను వచ్చీ రాగానే సెంటు వాసనలు గుప్పుమంటున్నాయి.

రామారావుకు అసలు అత్తరు వాసనలంటే గిట్టవు

ఎవరైనా సెంటు రాసుకుంటే వాళ్ళని మరీ ఘోరంగా కంటగించుకుంటాడు. ఆ ఘాటైన సువాసనల తాకిడికి తట్టుకోలేక దూరంగా పారిపోతాడు. అటువంటి మనిషి ఇలా తయారయ్యాడేవిటి?

సెంటు విలాసానికి గుర్తు.

మజాచేసే మనుషులే గుమగుమలాడే సెంట్లు పూసుకుంటారు.

పారిజాతం ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

భర్తఅంటే పారిజాతానికి ఎంతో గౌరవం. భయమూ.

రోజూ ఆలశ్యంగా వస్తున్న రామారావుని గుమ్మంలోనే నిలేసి, "ఇలా ఆలశ్యంగా రావడానికిగల కారణమేమిటి"ని ఎలా అడగాలో ఆమెకు తెలీలేదు.

ఈ లోగా పదిరోజులు గడిచాయి.

ఆ పగలంతా ధైర్యం చిక్కబట్టుకుని మాటామాటా కూడబలుక్కుని, ఒకటికి రెండు సార్లు అడగదలచుకున్న పద్ధతిని క్షుణ్ణంగా రిహార్సల్ చేసుకుని ఆ రాత్రికి ఎలా అయినా అడిగితీరాలని పారిజాతం నిశ్చయించుకుంది.

క్రమంగా మనిషి నీడ పొడుగెదిగి, పశ్చిమం ఎరుపెక్కి, పక్షులు గూటికిజేరి, భూమికీ ఆకాశానికీ మధ్య పాపంలాంటి చీకటి అలముకున్న 200 నిమిషాల తర్వాత ఇంటికొచ్చిన రామారావు పారిజాతం ప్రశ్న విని నవ్వాడు.

"బాగా ఆకలేస్తుంది. ముందు ఆకేసి, వడ్డించి, ఆకలిని బయటికిగెంటి, తలుపేసేయ్" అన్నాడు రామారావు.

పారిజాతం ఫకాలున నవ్వలేదు.

ఆ మాటకొస్తే, రామారావు జోకు ఆమె పెదాలపై చిరునవ్వు కూడా వెలిగించలేదు

ఆ రోజు కాకరకాయపులుసు మరీ పసందుగా అనిపించిందేమో– "థాంక్ యూ మేడమ్"

అని రామారావు అభినందించడం కూడా ఆమెకు ఆనందాన్ని కలిగించలేదు.

"నా ప్రశ్నకి మీరు సమాధానం చెప్పలేదు"

పెరుగు పోసుకుని. నిమ్మకాయపచ్చడి నంజుకుంటూ. మధ్యలో చిన్న ఉల్లిపాయ ముక్క కొరికి. త్రేవుమని తేన్చి. చేయికడుక్కొని లేచాడు రామారావు!

"మీరు రోజూ ఆలశ్యంగా వస్తుంటే– నాకేదో అనుమానంగా ఉంది"

రామారావు కొత్తగా చెవుడొచ్చినట్టే నటించాడు.

ఆ రోజు గడిచింది.

మరునాడు రాత్రి పారిజాతం అతన్ని గుమ్మంలోనే నిలేసింది.

"మీ మీద అనుమానం అంతకంతకీ పెరుగుతుంది. ఒకమాట చెప్పండి– మీ రెందుకిలా రోజూ ఆలశ్యంగా వస్తున్నారు? ఇంతసేపూ ఎక్కడ కాలక్షేపం చేస్తున్నారు?"

చిరునవ్వు నవ్వి. ఆమెను పక్కకునెట్టి లోపల అడుగుపెట్టాలని అతను చేసిన ప్రయత్నం ఫలించలేదు.

"నాకు నిజం చెప్పకపోతే– ఇక్కడే తల బద్దలుకొట్టుకుచస్తాను ఏం? నేనంటే మీకు మొహం మొత్తిందా? ఇంటికి రావడానికి మీ రెందుకింత ఆలశ్యం చేస్తున్నారు? పైగా– మీ దగ్గర సెంటువాసనలు గుప్పుమంటున్నాయి ఏ మిటారికత్తె వల్లో పడ్డారు?

పారిజాతం వరసగా ప్రశ్నలవర్షం కురిపించేయడం చూసి. "అమాయకురాలా! అనుమానం పెనుభూతమని పెద్దలు ఊరికే అనలేదు" అంటూ పారిజాతం నడుముమీద చేయివేసి లోపలికివచ్చి తలుపుగొళ్ళెం పెట్టాడు రామారావు.

"ఏవో కాకమ్మ కబుర్లుచెప్పి నన్ను మభ్యపెట్టడానికి ప్రయత్నించడం తప్పితే – ఎందుకింత ఆలశ్యమౌతుందో–అసలు మీరింతసేపు ఎక్కడ శృంగారం వెలగబెడుతున్నారో ఆ విషయం మాత్రం చెప్పరు కానివ్వండి– నాలో ఏదేనా లోపంఉంటే సవరించుకుందామనుకున్నాను. మీ మనసులో ఏం వుందో తెలీకపోతే నేనేం చేయను" అంటూ అతనికి భోజనం వడ్డించడానికి వంటింట్లోకి వెళ్ళింది పారిజాతం.

మళ్ళీ తెల్లవారింది!

9 గంటలకు భోజనంచేసి. ఆఫీసుకు వెళ్ళడానికి బట్టలేసుకుని మెట్లు దిగబోతూ క్షణంసేపు తటపటాయించి–

"సాయంకాలం తొందరగా వస్తాను. సినిమాకెళదాం రెడీగా ఉండు" అని చెప్పేసి

చవటలే అయిఉంటారు

తెలుగు మాస్టారు గాంధిపాఠంచెప్పి "రాని ప్రశ్నని ప్రక్కవాళ్ళదానిలో చూసి రాయమన్నా. గాంధి రాయలేదు ఎందుకో తెలుసా?" క్లాస్ పిల్లలని ఉద్దేశించి అడిగారు. మాస్టారు-

"ఆ! పక్కన వాళ్ళుకూడా చవటలే అయ్యుంటారు సార్" ఠక్కున లేచి జవాబిచ్చాడు వెనక బెంచీలో కూర్చున్న ఓ తుంటరి.

చామర్తి సాయిగంగాధర్
(విజయవాడ)

వెనక ఎవరో తరుముకొస్తున్నట్టుగా గబగబా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు రామారావు.

అంటే– తను రోజూ ఆలశ్యానికి కారణమేవిటని పోట్లాడుతుంటే–మంచిచేసుకోడానికి వేసే ఎత్తన్నమాట– అనుకుంది పారిజాతం.

సాయంకాలం అయిదున్నరకే ఆఫీసు నుంచి వచ్చాడు రామారావు.

"లే లే! వెంకట్రామాలో"మాయాబజార్" ఆడుతుందట" అన్నాడు వస్తూనే.

గబగబా ముఖం కడుక్కొని, కాస్త పౌడరద్దుకుని పారిజాతం అందిచ్చిన కాఫీగ్లాసందుకున్నాడు

పారిజాతం సినిమాకొచ్చే తీరులో కనిపించలేదు.

"తొందరగా తెమ(లు" అని కూడా హెచ్చరించాడు.

"మీరెళ్ళిరండి– నా మొహానికి సినిమాలు కూడాను" అంటూ ముందుకు అడుగేయబోయిన పారిజాతం పైటచెంగు అందుకున్నాడు రామారావు.

పారిజాతం ముఖం ఎరుపెక్కింది– అనురాగంతో కాదు– కోపంతో.

"వదలండి– మీ సరసాలూ, సంబడాలూ అన్నీ తెలిశాయి" అంటూ ఈసడించుకుంటూ పైటచెంగు విడిపించుకుంది పారిజాతం.

రామారావుకు నడుం విరిగినట్టయింది.

"ఇంతకీ ఏవిటంటావ్?"

"నేననేదేవుంది? మీరాలశ్యంగా వస్తున్న కారణమేంటో చెప్పండి–సినిమాకెళ్ళాలో లేదో ఆ తర్వాత నే చెబుతాను"

"చెప్పడానికేం లేదోయ్! చెప్పేస్తే– నీకు రహస్యం తెలిసిపోతుందని నా భయం"


"ఆ రహస్యమే నే తెలుసుకోవాలనుకుంటున్నది"

"అవును –నేను రహస్యంగానే ఉంచాలనుకున్నాను. నా ఉద్యోగం సంగతి నీకు తెలుసుగా! గొర్రెకు బెత్తెడుతోక లాంటి జీతం. ఇప్పుడు మనిద్దరికీ ఇది అంతంతమాత్రంగా సరిపోతుంది. రేప్రొద్దుట పిల్లాడో, పాపో పుడితే మనం ఈ జీతప్పురాళ్ళతో సరిపెట్టుకోలేం. అందుకే ఆఫీసైపోగానే ఒక చిన్న ఉద్యోగం చూసుకున్నాను. నేనిలా ఇంతగా కష్టపడుతున్నానని తెలిస్తే నువ్వు నొచ్చుకుంటావని ఈ పార్టుటైం ఉద్యోగం సంగతి రహస్యంగా ఉంచాను. నువ్వు రకరకాలుగా ఊహించుకుంటుంటే కడకివ్వాళ నిజం చెప్పేయాలనుకున్నాను. అందుకే సినిమాకని నిన్ను బయటికి బయలుదేరదీయాలనుకుంటే నువ్వు సత్యభామలా–"

"ఇంతకీ ఆ ఉద్యోగం ఏవిటండీ?"

పారిజాతం మధ్యలోనే అడిగేసింది.

"అదే చెబుతున్నాను అబలామణీ! రేప్రొద్దుట మన బతుకేవిటోనని నేను బెంగతో సతమతమౌతుంటే– నీ దృష్టి శృంగారం మీదికి



వెళ్ళిపోయింది. శ్రమపడాలనే మగవాడు మిటారికత్తెల జోలికి వెళ్ళడని కూడా నీకు అనిపించలేదు"

"మీరు అసలు సంగతి చెబుతారా- చెప్పరా?"

"నిజంగా నీ ఆత్రం చూస్తుంటే-నామీద నీకెంత గాఢమైన అభిమానముందో నా కర్థ మౌతుంది. ఆడదాని చేతిలోంచి మగాడు మరో స్త్రీ చేతిలోకి జారిపోతున్నాడంటే చాలు- ఎందుకో అంత ఆందోళన"

పారిజాతం నెత్తిన చేతులుపెట్టుకొని కూల బడిపోయింది.

"చెబుతున్నా! శ్రామికశక్తిలో శృంగారాన్ని ఊహించనిదానివి-నేనేం ఉద్యోగం వెదుక్కు న్నానో చెప్పలేవా? సెంటువాసనలు పసికట్టగల దానివి-అందుకు సరైన కారణం కూడా ఊహించలేవా?

మా స్నేహితుడొకాయనకి ఈ ఊళ్ళోనే మంచి అగరొత్తుల కంపెనీ ఉంది. అందులో పార్ట్‌టైం సూపర్ వైజర్‌గా చేరాను"

పారిజాతం ముందు తెల్లబోయింది.

తర్వాత తన తెలివితక్కువ ఆలోచనలకి సిగ్గుపడింది.

ఆ తర్వాత ఆమె పెదవులపై చిరునవ్వు వెలిగింది.

నవ్వాపుకోలేక కొంచెం ఇబ్బందిపడింది.

రామారావు కళ్ళలోకి చూసింది.

అతనికళ్ళు అమాయకంగా ఉన్నాయి.


కట్టుకున్నదానిమీద అపారమైన అభిమా నాన్ని కురిపిస్తున్నాడు.

చటుక్కున ఆమె జబ్బపట్టుకుని తన మీదికి లాక్కున్నాడు.

ఆమెకు అతని గుండెచప్పుడు వినిపిం చింది.

అతని చేతుల్నించి తప్పించుకుని-

"రెండు నిమిషాలు- ముఖం కడుక్కుని వచ్చేస్తాను-సినిమాకి టైమౌతోంది" అంటూ చెంగున పారిజాతం లోపలికి పరుగెత్తింది.




## ధారావాహికం

అతడు స్కూటర్ పార్క్ చేసి, వరండాలో కొచ్చి, కాలింగ్‌బెల్ నొక్కాడు.

లోపల 'బెల్' మోగుతున్న చప్పుడు....

కొన్ని క్షణాల తర్వాత వరండాలో లైట్ వెలగడంతోపాటు, తలుపు తెరుచుకుంది.

తలుపు వెనుక 'నైటీ'లో ఉన్న ఆమె అతణ్ని చూసి, చిన్నగా నవ్వి, "ఆలస్యమైందేం?" అంది గోముగా; అతగాడి చేతి లోని 'బ్రీఫ్ కేస్' అందుకుంటూ.

అతగాడు 'హేండ్ కర్చిఫ్'తో చెమట పట్టిన బట్టతలను అలసటగా అద్దుకుంటూ, "సారీ! ఆఫీసులో కాస్త ఆలస్యమైంది" అన్నాడు 'అపాలజిటిక్‌గా'.

ఆ మాటతో, ఆమె కరిగిపోతూ, అతడి మెడకి ఒరిగిపోతూ, అతడి నడుంచుట్టూ చేయువేసి, లోనికి నడిచింది. డ్రాయింగ్‌రూం లోంచి నడుస్తూ, 'సోఫా'లో ఆదమరచి నిద్ర పోతున్న అయిదేళ్ళ పాపకేసి అభిమానంగా చూస్తూ,—"పెంకిపిల్ల! ఇంతవరకూ అల్లరి చేసి, చేసీ అలసి ఇప్పుడే మీరొచ్చేముందే పడుకుంది" అంటూ అతడి షర్టు గుండీలు విప్పింది.

తర్వాత....

బాత్‌రూములో అతడ్ని 'పసిపాపడి'లా బోసిగా చేసి, సలసలకాగే వేడినీళ్ళతో దగ్గ రుండి స్నానం చేయించింది.

ఆ తర్వాత....

'లియోనార్డ్' ఫ్రిజ్ లోంచి 'మేన్‌సన్ హౌస్' విస్కీ తీసి, పసివాడికి ఉగ్గుపట్టినట్టు దగ్గరుండి అతగాడికి మూడు పెగ్గులు పట్టిం చింది.

అంతే! ఆ తర్వాత....

పన్నెండేళ్ళ దీర్ఘ నిద్ర అనంతరం మళ్ళీ ద్విగుణీకృత శక్తితో నిద్ర మేల్కొన్న 'కాష్మోరా'లా, అంతవరకూ 'పిరమిడ్'లో 'మమ్మీ'లా మౌనంగా ఉన్న అతడిలో, ఒక్కసారిగా శక్తి పుంజుకుంది. కారుకొచ్చిన పెట్టని, కమ్ముకుంటున్న పుంజులా, ఆమెన్ని వాడిసి పట్టుకున్నాడు.

ఆ తర్వాత....

ఒకరి ఒడిలో ఒకరు వంతులవారీ పడు కున్నారు.

గుబురుగా ఉన్న అతడి ఛాతి వెంట్రుకల్లో ఆమె చేతివేళ్ళు.... గుండురాయిల్లాంటి ఆమె గుండెలపై అతడి అరిచేతులు....

అర్ధరాత్రి అడవిలో దారితప్పిన బాట సారుల్లా, అటూ యిటూ, ఎటుపడితే అటు కదిలాయి.

పిల్లనగ్రోవి రంధ్రాల్ని వేళ్ళతో మీటి, రాగం పలికించినట్టు, ఆమెలోని కళాస్థానాల్ని అతి నేర్పుగా మీటి ఆమెను రెచ్చగొట్టాడు.

ఆ తర్వాత....

అతడు 'నింగీ'. ఆమె 'నేల' అయ్యారు.

అయిదు నిముషాల తరువాత, అలసిన అతడిని, అభిమానంగా, తృప్తిగా చూసి, అతడి వొంటికి, బట్టతలకి పట్టిన చెమటను తుడిచింది. లేచి, గ్లాసుతో 'గ్లాకోజ్‌వాటర్' అందించింది. కొద్దిసేపు 'రిలాక్స్' అయ్యాక కోడి వేపుడుతో 'క్రేపసూప్‌తో' వేడి వేడి 'డిన్నర్' సెర్వ్ చేసింది. తమలపాకు చిల కలు అందించింది.

ఆ తర్వాత....

మళ్ళీ ఒకరి ఒడిలో ఒకరు.... ఒకరిమీద ఒకరు.

అయితే ఈసారి....ఆమె 'నింగీ', అతడు 'నేల' అయ్యారు.

ఆ తర్వాత....

ఒకరి పక్కన ఒకరు, ఒకర్ని వాటేసుకుని మరొకరు పడుకున్నారు.

*   *   *

గడియారం సరిగ్గా నాలుగ్గంటలు కొట్టేసరికల్లా అతడు లేచి, 'రెడీ' అయిపోయాడు.

ఆ తర్వాత....

బయల్దేరుతున్న, అతగాడి 'బ్రీఫ్‌కేస్'లో తను రాసిన స్క్రిప్ట్ కాగితాల దొంతర్ని పెట్టింది. *